# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక : 110 పేజీలు :08 ఎడిటర్ వి శ్రీనివాసరావు బుధవారం జులై 09 2025




## విశాఖకు మరో

# భారీ ఐటీ సంస్థ..

## 10 వేల ఉద్యోగాలతో ఏఎన్ఎస్ఆర్ క్యాంపస్

- విశాఖలో ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటు
- ఏపీ ప్రభుత్వంతో కీలక అవగాహన ఒప్పందం
- మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక క్యాంపస్ నిర్మాణం
- రాబోయే ఐదేళ్లలో 10,000 మందికి పైగా ఉద్యోగాలు
- విశాఖను జీసీసీ రాజధానిగా మారుస్తామన్న మంత్రి లోకేశ్
- రాష్ట్రానికి టాప్-100 ఐటీ కంపెనీలను రప్పిస్తామని వెల్లడి

2



ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యంలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధికి ఊతమిస్తూ, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటులో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఏఎన్ఎస్ఆర్ (ఏఎన్ఎస్ఆర్) సంస్థ విశాఖపట్నంలో భారీ క్యాంపస్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్‌ను స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా రానున్న ఐదేళ్లలో 10,000 మందికి పైగా నాణ్యమైన ఉద్యోగాలు లభించనున్నాయి.

## వ్యక్తిగత దూషణలు

# తగదు..

### ప్రసన్నకుమార్‌రెడ్డిపై పవన్ ఆగ్రహం

- -కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు
- -తీవ్రంగా ఖండించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- -మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యాఖ్య
- -వైసీపీ నేతలకు మహిళలను కించపరచడం అలవాటైపోయిందని విమర్శ
- -ఇలాంటి వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని పవన్ పిలుపు

నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం దారుణమని, ఇలాంటి చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ విషయంపై పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "మహిళలపై అసభ్యకరంగా, అవమానకరంగా మాట్లాడటం వైసీపీ నేతలకు ఒక అలవాటుగా మారిపోయింది.



2

## రైతు సంక్షేమంపై

# చర్చకు సిద్ధం

ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం లేదని విమర్శ

అసెంబ్లీలో మైక్ ఇస్తే అక్కడే మాట్లాడతామన్న కేటీఆర్

2



## వైసీపీలో మహిళలను

# అగౌరవపరిచే సంస్కృతి ఉంది

-గతంలో ప్రసన్నకుమార్ రెడ్డి నాపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు: అనిత

-టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ వ్యాఖ్యల దుమారం

-గతంలో తనపైనా ప్రసన్నకుమార్ అనుచిత వ్యాఖ్యలు చేశారని వెల్లడి



2

## రాయలసీమను

# రతనాల సీమగా మార్చడమే లక్ష్యం

- శ్రీశైలంలో సీఎం చంద్రబాబు పర్యటన-జులై తొలివారంలోనే నిండిన జలాశయం
- -4 గేట్లు ఎత్తి కృష్ణమ్మకు జలహారతి- జీడిపల్లి, కుప్పానికి నీటి విడుదలకు గడువు నిర్దేశం
- -గత ప్రభుత్వం సీమను పట్టించుకోలేదని విమర్శ

శ్రీశైలంలో పర్యటించిన ఏపీ సీఎం చంద్రబాబు, కృష్ణమ్మకు జలహారతి సమర్పించి, ప్రాజెక్టు నాలుగు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా పాల్గొన్నారు. ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయడానికి ముందు శ్రీశైల మల్లన్నకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయలసీమను రతనాల సీమగా మార్చాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. మల్లన్న ఆశీస్సులతో ఈ ప్రాంతం సుభిక్షంగా వర్ధిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాయలసీమకు జలకళ

2



## వైఎస్ స్మారకం కోసం సీఎం రేవంత్ కు

# షర్మిల విజ్ఞప్తి!

-తండ్రి జయంతి సందర్భంగా ఇడుపులపాయలో నివాళులు

-ఇదే అంశంపై సోనియా గాంధీకి లేఖ రాసినట్లు వెల్లడి

-రేవంత్ సర్కార్ తన అభ్యర్థనను నెరవేరుస్తుందని ఆశాభావం

2



# విశాఖకు మరో భారీ ఐటీ సంస్థ..

మంగళవారం రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా ఏఎన్ఎస్ఆర్ సంస్థ సీఈఓ లలిత్ అహూజా మాట్లాడుతూ, "ప్రపంచ స్థాయి ప్రతిభ, బలమైన మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం వంటివి విశాఖలో మేళవించి ఉన్నాయి. ఇవి అద్భుతాలు సృష్టించేందుకు దోహదపడతాయి. మా ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక సంస్థలకు విశాఖను ఒక ప్రధాన గమ్యస్థానంగా మారుస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిభావంతులను ప్రపంచ స్థాయి కంపెనీలతో అనుసంధానించడంలో తమ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.

**విశాఖను జీసీసీ రాజధానిగా మారుస్తాం: మంత్రి లోకేశ్**

ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. "రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్నది మా లక్ష్యం. ఇందులో కేవలం ఐటీ, జీసీసీ రంగాల్లోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నాం. ఈ ఉద్యమాన్ని విశాఖ నుంచే ప్రారంభించాం" అని అన్నారు. వ్యాపారానికి అనుకూలమైన బెంగళూరు, ఆహ్లాదకరమైన జీవనశైలికి ప్రసిద్ధి చెందిన గోవా నగరాల మేలు కలయికగా విశాఖను తీర్చిదిద్దాలన్నది తమ విధానమని లోకేశ్ వివరించారు.

రాష్ట్ర ఆర్థిక వృద్ధి వ్యూహంలో జీసీసీల పాత్ర అత్యంత కీలకమని, అందుకే వాటిని వ్యూహాత్మక హబ్‌లుగా మార్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. "ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలకు ఎకరా 99 పైసలకే భూములు కేటాయించాం. దీని ద్వారా మా 5 లక్షల ఉద్యోగాల లక్ష్యంలో ఇప్పటికే 12 శాతం నెరవేరింది. త్వరలోనే దేశంలోని టాప్-100 ఐటీ కంపెనీలను ఏపీకి రప్పించాలన్నదే మా సంకల్పం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అమెరికా వెలుపల గూగుల్ సంస్థ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను విశాఖలో నిర్మిస్తోందని, దేశంలోనే అతిపెద్ద డేటా సిటీని కూడా ఇక్కడ అభివృద్ధి చేస్తున్నామని గుర్తుచేశారు. కేవలం ప్రోత్సాహకాలే కాకుండా, జీసీసీల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను మార్చి, క్లౌడ్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి కోర్సుల్లో నైపుణ్యాలను పెంచేందుకు పలు కంపెనీలతో కలిసి పనిచేస్తున్నామని లోకేశ్ వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో విశాఖకు ప్రపంచ స్థాయి కనెక్టివిటీ పెరుగుతుందని, ఈ నగరాన్ని ప్రపంచ జీసీసీ నూతన రాజధానిగా మార్చేందుకు చేస్తున్న తమ కృషిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమను రతనాల సీమగా మార్చడమే లక్ష్యం

శ్రీశైలంలో పర్యటించిన ఏపీ సీఎం చంద్రబాబు, కృష్ణమ్మకు జలహారతి సమర్పించి, ప్రాజెక్టు నాలుగు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా పాల్గొన్నారు.

**రాయలసీమకు జలకళ**

ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయడానికి ముందు శ్రీశైల మల్లన్నకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయలసీమను రతనాల సీమగా మార్చాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. మల్లన్న ఆశీస్సులతో ఈ ప్రాంతం సుభిక్షంగా వర్ధిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "నా జీవితంలో ఇది అత్యంత సంతోషకరమైన రోజు. జులై మొదటి వారంలోనే శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారడం శుభపరిణామం. జలాలే మన నిజమైన సంపద, సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 200 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది" అని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గతంలో రాయలసీమను ఎవరూ కాపాడలేరని చాలామంది అన్నారని, కానీ స్వర్గీయ ఎన్టీఆర్ ఆ పరిస్థితిని మార్చేందుకు నడుం బిగించారని గుర్తుచేశారు.

**సాగునీటిపై నిర్దిష్ట లక్ష్యాలు**

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చంద్రబాబు స్పష్టం చేశారు. జీడిపల్లికి నీటిని తీసుకెళ్లే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. ఈ నెల 15వ తేదీ నాటికి ఆ ప్రాంతానికి నీరు అందించాలని అధికారులకు లక్ష్యం నిర్దేశించినట్లు వెల్లడించారు. అలాగే, జులై 30 నాటికి కుప్పం, మదనపల్లెకు సాగునీరు చేరాలని ఆదేశించినట్లు తెలిపారు. పోతిరెడ్డిపాడు, గాలేరు-నగరి, గండికోట వంటి ప్రాజెక్టులను తామే తీసుకువచ్చామని చెప్పారు.

**అభివృద్ధిపై బ్లూప్రింట్ సిద్ధం**

గత వైసీపీ ప్రభుత్వం రాయలసీమను పూర్తిగా విస్మరించిందని చంద్రబాబు ఆరోపించారు. తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.68 వేల కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి తన వద్ద స్పష్టమైన బ్లూప్రింట్ ఉందని, పోలవరం వల్లే సీమకు నీళ్లు వస్తున్నాయని పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు ప్రాంతాలను పారిశ్రామిక హబ్‌లుగా తీర్చిదిద్దుతామని, దేశంలోనే అత్యుత్తమ రోడ్ల వ్యవస్థను ఈ ప్రాంతంలో నిర్మించామని తెలిపారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలవాలన్నదే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు

# సంక్షేమ పథకాలు అందుకోని గడపలేదు

## - ఒక ఏడాదిలోనే అభివృద్ధితోపాటు అన్ని పథకాలు అమలు చేస్తున్నాం
## - సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
## - రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే సునీత
## - మారుమూల గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం

బ్యూరో :జూలై 8

రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం ఇది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామంలో ఆమె సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్తూ ఏడాదికాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పథకాల పేర్లు చదువుతూ మీ ఇంట్లో ఎన్ని పథకాలు వచ్చాయి అని ఆరా తీశారు. కొన్నిచోట్ల ఒకటి రెండు పథకాలు అందలేదని చెప్పగా వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించి పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. పింఛన్లు, తల్లికి వందనం పథకాలపై ప్రతి ఇంటి వద్ద మంచి స్పందన కనిపించింది. ఒకటవ తేదీ తమకు ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తున్నారని అన్నారు. పాఠశాలకు వెళ్లేరోజే తమకు తల్లికి



వందనం కింద డబ్బు అందిందని కొందరు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఏడాది కాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి చేసి చూపించామన్నారు. మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి ఫలాలు అందాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. మరో రెండు నెలల్లో అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలు కూడా అందిస్తామన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాలన గురించి వివరించడమే కాకుండా ప్రజల సమస్యలు కూడా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు....

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి , 76వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి సాకే శైలజనాథ్అపర భగీరథుడు డాక్టర్ వైయస్ఆర్

బ్యూరో: జూలై 8శి0గనమల మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76 వ జయంతి వేడుకలను మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి సాకే శైలజనాథ్ అనంతరం కేక్ కట్ చేసి జయంతి శు భాకాంక్షలు తెలిపారు, ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన మైనారిటీ వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిట పెన్నిధి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజాశేఖర్ రెడ్డి అని కొనియాడారు,మహానేత వైయస్ఆర్ ఆశయ సాధన కోసం ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి గారు స్థాపించిన మాజీ మంత్రి సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్సార్ కు నివాళులర్పించడం జరిగింది,వైయస్సార్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ కొనసాగించడం జరుగుతుందని అన్నారు,ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు రాజన్న కలలను సాకార దిశగా జగన్ ముఖ్యమంత్రి చేసేవిధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు, వైసీపీ అభివృద్ధికి పాటుపడుతున్న నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు,నియోజకవర్గం లో ని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు, అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ నందు వృద్ధులకు బ్రెడ్ పండ్లు అందజేశారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశి గోకుల్ రెడ్డి , మండల మాజీ సహకార బ్యాంకు చైర్మన్ బొమ్మన శ్రీరాంరెడ్డి , జెడ్పిటిసి సభ్యులు కంచిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల కన్వీనర్ పూల ప్రసాద్, అంజిరెడ్డి, ఎం వీరాంజనేయులు, జెడ్పిటిసి సభ్యులు, భాస్కర్, మహిళా నాయకురాలు శకుంతలమ్మ, శివమ్మ, సర్పంచులు ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# వ్యక్తిగత దూషణలు తగదు..

ప్రశాంతిరెడ్డి వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమైనవి" అని ఆయన పేర్కొన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని జనసేనాని స్పష్టం చేశారు.గతంలో శాసనసభలోనూ వైసీపీ నేతలు ఇలాగే ప్రవర్తించారని, అందుకే ప్రజలు ఎన్నికల్లో వారికి సరైన బుద్ధి చెప్పారని పవన్ గుర్తుచేశారు. మహిళలను కించపరిచే ఇలాంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులు అందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి రాజకీయాలను రాష్ట్రంలోని మహిళా సమాజం మరోసారి తిప్పికొడుతుందని ఆయన వ్యాఖ్యానించారు

# రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధం

రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చెప్పినట్టుగానే చర్చ కోసం మంగళవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌కు చేరుకున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో కలిసి తెలంగాణ భవన్ నుంచి ఆయన ప్రెస్ క్లబ్‌కు బయల్దేరడంతో హైదరాబాద్ రాజకీయాల్లో వేడి రాజుకుంది. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పాలన సాగిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను వంచిస్తోందని అన్నారు. రైతు రుణమాఫీ, బోనస్ వంటి కీలక అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎంను ఎన్నోసార్లు ఆహ్వానించామని గుర్తుచేశారు. "అసెంబ్లీలో చర్చిద్దామంటే మాకు మైకు ఇవ్వరు. కనీసం ప్రెస్ క్లబ్‌లోనైనా చర్చకు రావాలి" అని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో ఉన్నారని తనకు తెలిసిందని, ఆయన హాజరుకాలేకపోతే మంత్రులనైనా చర్చకు పంపాలని కేటీఆర్ సూచించారు. సీఎంకు వీలైన మరో తేదీ, ప్రదేశం చెప్పినా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో తమ మైక్ కట్ చేయకుండా మాట్లాడే అవకాశం ఇస్తే అక్కడే చర్చించడానికి కూడా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన తెలిపారు.

# వైసీపీలో మహిళలను అగౌరవపరిచే సంస్కృతి ఉంది

టీడీపీ మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ప్రసన్న కుమార్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వైసీపీ అధినేత జగన్‌కు ఆమె సూచించారు. మహిళలను అగౌరవపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని, దీనిపై జగన్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.విజయనగరం జిల్లా బొబ్బిలి పర్యటనలో భాగంగా ఆమె 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "మహిళా ఎమ్మెల్యేలను మరింత గౌరవించాల్సింది పోయి, ఇలా అనుచితంగా మాట్లాడటం దుర్మార్గం. దమ్ముంటే ఆ వ్యాఖ్యల వీడియోను తన తల్లికి, భార్యకు, బిడ్డకు చూపించాలి" అని ప్రసన్న కుమార్‌కు అనిత సవాల్ విసిరారు. గతంలో తనపై కూడా ప్రసన్న కుమార్ ఇలాగే ఇష్టానుసారంగా మాట్లాడారని ఆమె గుర్తుచేశారు.

వైసీపీలో మహిళలను అగౌరవపరిచే సంస్కృతి ఉందని, సజ్జల రామకృష్ణారెడ్డి మొదలు అనేక మంది నేతలు మహిళలను కించపరిచేలా మాట్లాడారని ఆమె విమర్శించారు. "సొంత తల్లిని, చెల్లిని గౌరవించని జగన్‌కు రాజకీయ విలువలు ముఖ్యమా? ఈ తరహా వ్యాఖ్యల వల్లే మహిళలు రాజకీయాల్లోకి రావాలంటే భయపడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో శాంతిభద్రతలను గాలికొదిలేశారని, ఎన్డీఏ ప్రభుత్వంలో పోలీస్ శాఖలో మార్పులు తెస్తున్నామని అనిత తెలిపారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని, గంజాయి కేసుల్లో పట్టుబడిన వారి ఆస్తులను సైతం జప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# వైఎస్ స్మారకం కోసం

# సీఎం రేవంత్‌కు షర్మిల విజ్ఞప్తి!

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం హైదరాబాద్‌లో ఒక స్మృతివనం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. మంగళవారం వైఎస్సార్ జయంతి సందర్భంగా కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆమె తన తండ్రికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచేలా హైదరాబాద్‌లో స్మారకాన్ని నిర్మించడం సముచితమని అన్నారు. హైదరాబాద్‌లో తన తండ్రి పేరు మీద స్మృతివనం నిర్మించాలని ఎప్పటినుంచో కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ అంశంపై ఇప్పటికే కాంగ్రెస్ మాజీ చీఫ్ సోనియా గాంధీకి లేఖ రాసినట్లు ఆమె వెల్లడించారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అభ్యర్థనను సానుకూలంగా పరిగణించి, స్మృతివనం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటారని షర్మిల ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహానేత , మాజీ ముఖ్యమంత్రివర్యులు,దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76 వ జన్మదిన వేడుకలు . . . .

### -పోచిమి రెడ్డి సేవాదళ్ స్వచ్ఛంద సేవా సంస్థ

పత్తికొండ టౌన్ జూలై 8పత్తికొండ :పత్తికొండపోచిమి రెడ్డి సేవాదళ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జన్మదిన వేడుకలు చక్రాల రోడ్డులోని వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచిమిరెడ్డి భార్గవి రెడ్డి, పోచిమి రెడ్డి జాహ్నవి రెడ్డి గార్లు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జన్మదిన కేక్ కట్ చేసి పంచిపెట్టి, భోజనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కె .కోటేశ్వరరావు, కె.గోవిందరాజు, వార్డు మెంబర్ లైట్ నాగరాజు, బోడ శ్రీను, సాబ్దిన్ నూర్ భాషా, చక్రాల లక్ష్మీకాంత రెడ్డి, విరుపాక్ష రెడ్డి, మాల మునిస్వామి, ఎరుకల అశోక్, షాహిద్, మరియు పోచిమి రెడ్డి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.





# ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి : కలెక్టర్ వెట్రి సెల్వి

జంగారెడ్డిగూడెం డివిజన్ ఇన్చార్జ్ – జూలై 8, (శుభోదయం న్యూస్): ప్రస్తుత వర్షాకాలంలో సంభవించే తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. వేలేరుపాడు తాహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వరదలపై ముందస్తు ప్రణాళిక సమావేశంలో అన్ని శాఖల అధికారులతో వర్షాకాలంలో వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవలసిన ముందస్తుగా తీసుకోవలసిన సంసిద్ధత చర్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రానున్న 3 రోజులలో భద్రాచలం నుండి గోదావరి వరద నీరు 9 లక్షల క్యూసెక్కులపైగా పైగా దిగువకు వచ్చే అవకాశం ఉన్నదని, అంతేకాక పెద్దవాగు, ఎద్దువాగుల నుండి కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు వరద ముంపు ప్రభావం పొంచి ఉన్నందున, ఆయా ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించాలన్నారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీకి ముందుగానే అధికారులు సహాయక చర్యలకు సిద్ధం కావాలని, ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రమాద ప్రాంతాలలోని గర్భిణీలు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్దులు, విభిన్న ప్రతిభావంతులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీలను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు. కొయిదా వంటి కొండ ప్రాంతాల గ్రామాల ప్రజలకు, వరద ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు టార్పాలిన్లు పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రమాద మండలాలకు చెందిన ప్రజలను గోదావరి తీర ప్రాంతంలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రమాద హెచ్చరికలు జారీ చేసిన వెంటనే ఆ ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అనువైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలన్నారు. ఆ ప్రదేశాలలో ప్రజలను ఉంచేందుకు తాత్కాలిక షెడ్లు, త్రాగునీరు, టాయిలెట్లు, వంటి సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. పాడి పశువులను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించి, దాణా, నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా కూలిపోయే శిథిలావస్థలో ఉన్న భవనాలు, బ్రిడ్జి లు, కల్వర్టులు, కాజ్ వే లను గుర్తించి, ముందుగానే మరమ్మత్తులు చేయించాలన్నారు. వర్షకాల సమయంలో వాటి కారణంగా ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా ముందుగానే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, నదులు, కాల్వలు, చెరువులు గట్లను పరిశీలించి బలహీనం ఉన్న చోట్ల పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత వరదల సమయంలో గండ్లు పడిన ప్రదేశాలను పరిశీలించి, అవసరమైన చోట పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో జరిగిన నష్టాలను దృష్టిలో ఉంచుకుని అటువంటివి పునరావృతం కాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రవాణా సౌకర్యాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా కూలిన చెట్లను తొలగించేందుకు అవసరమైన పరికరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తుఫాన్లు, వరదల సమయంలో విద్యుత్ స్థంబాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సంసిద్ధత చర్యలు తీసుకోవాలని, వరద ప్రభావిత ప్రాంతాలలో సమాచార వ్యవస్థ పనిచేసే విధంగా సెల్ టవర్ల వద్ద జనెటర్లు ఏర్పాటు చేయాలనీ, సోలార్ లైట్లు సిద్ధం చేయాలనీ విద్యుత్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో త్రాగునీరు కలుషితం కాకుండా రక్షిత త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి పైపులైన్లు, డ్రైనేజి పైప్ లైన్లు కలవకుండా చూడాలన్నారు. మరమ్మత్తులకు గురైన బోర్లను వెంటనే మరమ్మత్తులు చేయించాలని, త్రాగునీటి సమస్య తీవ్రత ఎక్కువ ఉన్న ప్రాంతాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద గ్రామాలలో త్రాగునీటి నమూనాలు సేకరించి పరీక్షించాలని, కలుషిత నీరు సరఫరా జరిగే ప్రాంతాలలో అందుకు కారణాలు తెలుసుకుని వాటిని నివారించి ప్రజలకు రక్షిత నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వరద ప్రభావిత గ్రామాలలో అత్యవసర సమయంలో పంపిణీ నిమిత్తం 3 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధం చేయాలనీ పౌర సరఫరాల శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర సమయాలలో వినియోగం నిమిత్తం బోట్లను సిద్ధం చేయాలనీ మత్స్య శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో పారిశుధ్యం పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వరద ముంపు ప్రమాద గ్రామాలలో, వరద పునరావాస కేంద్రాలలో దోమల నిర్మూలనకు ఫాగ్గింగ్ చేయించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఆర్డీఓ రమణ, డి ఆర్ డిఏ పీడీ కె. విజయరాజు, ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావు డిపిఓ కె. అనురాధ,ఆర్ డబ్ల్యూ






ఎస్ ఎస్ఈ త్రినాథ్ బాబు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, గృహనిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ, డిఎస్ పి వెంకటేశ్వరరావు, తాహసిల్దార్ డి.వీ. సత్యనారాయణ ప్రభృతులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి ఉత్సవాలు

జంగారెడ్డిగూడెం, డివిజన్ ఇంచార్జ్ – జూలై 8 (శుభోదయం న్యూస్): దివంగత నేత ప్రియతమ నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి జంగారెడ్డిగూడెం గంగానమ్మ గుడి దగ్గరలో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షులు కర్పూరం గవరయ్య గుప్త మండల అధ్యక్షులు ఓరిగంటి నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి బత్తిన నాగలక్ష్మి మున్సిపల్ చైర్ పర్సన్, జడ్పిటిసి పల్నాటి బాబ్జి ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీ కోఆర్డినేటర్ బిఆర్ చౌదరి వైసిపి నాయకులు మేడవరపు విద్యాసాగర్, మండవల్లి సోంబాబు, ముప్పిడి వీరాంజనేయులు మున్సిపల్ వైస్ చైర్మన్, ముప్పిడి శ్రీను, చిటికెల అచ్యుతరామయ్య సర్పంచులు మండల నాయకులు కోట వెంకటేశ్వరరావు కుర్రు రవి నిమ్మ గున్నాధ రెడ్డి పళ్ళ గంగాధర్ రావు కనిగళ్ళ ప్రసాద్ నులకని సూర్యచంద్రం బుడేకుల పాపారావు నాగిరెడ్డి కటారి నారాయణ మల్లెనిడి బాబి కనపర్తి



రాజేష్ వరద సత్యనారాయణ వైసిపి నాయకులు బత్తిన చిన్న జెట్టి ఆదిత్య కాసర బన్నీ రెడ్డి చిప్పాడ వెంకన్న పాల్గొన్నారు చైర్మన్ గారు నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మహిళలు అభిమానులు అందరూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరం కేక్ కటింగ్ చేసి పేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ చేసి అన్న సమారాధన చేశారు

ఈ కార్యక్రమం నూతన అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతమైనందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబం ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.



## వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించిన......

## రాష్ట్ర జాయింట్ సెకరేట్రి మరియు రాయదుర్గం నియోజకవర్గం

## వైసీపీ యువ నాయకులు మెట్టు విశ్వనాథ్ రెడ్డి

కనేకల్, మండల విలేకరి – మాల్యం కిరణ్ కుమార్ జూలై 09(శుభోదయం న్యూస్):
దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు రాష్ట్ర జాయింట్ సెకరేట్రి మరియు రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ యువ నాయకులు మెట్టు విశ్వనాథ్ రెడ్డి. ఈ సందర్భంగావిశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసమే బతికిన నాయకుడు..ప్రగతి కోసమే జీవించిన నాయకుడు..చరిత్ర మర్చిపోలేని పేరు..
జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన పేరు..దివంగత మహానేతడాక్టర్. వైయస్ రాజశేఖరరెడ్డి గారి 76వ జయంతి సందర్భంగా ఘన నివాళులు. అప్పుల బాధతో ఆత్మహత్యే దిక్కు అని అనుకున్న రైతుల పాలిట అపరభగీరధుడు.. ఇలా చెప్పుకుంటు పోతే మరెన్నో.వైఎస్సార్ అనే మూడు అక్షరాలు ఎంతో మంది పేద ప్రజల ఎమోషన్..మరణం లేని మహానేతకి. తెలుగు ప్రజల గుండె చప్పుడు అయిన స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యకర్తలు వైసీపీ కుటుంబ సభ్యులు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి, హాస్పిటల్ నందు బ్రేడ్లు, యాపిల్,పంపిణి చేసారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్లు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ,సర్పంచులు, ఎంపీటీసీలు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గం మండలాల నుండి ఎన్నుకోబడిన వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, వైసీపీ కుటుంబ సభ్యులు, అభిమానులు, ఇతర ముఖ్య నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వనిపెంట బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి**

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్) : ప్రిన్సిపల్ వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నం చేసుకొని కడప రిమ్స్ లో చికిత్స పొందుతున్న జ్యోతి అనే బయాలజీ అధ్యాపకురాన్ని మంగళవారం పరామర్శించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి, జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి విజయ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా వనిపెంట మండలంలోని ఉన్న బీసీ గురుకుల పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న నిర్మల గారి వేధింపులు భరాయించలేక అక్కడే చదువు బోధిస్తున్నటువంటి జ్యోతి అనే బయాలజీ అధ్యాపకురాలు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగించడం జరిగింది. అధ్యాపకురాలు వివరణ మేరకు గత ఎనిమిదేళ్లుగా ఎటువంటి అభిషేకం లేకుండా ఉద్యోగం సక్రమంగా చేసుకుంటున్నా కూడా కులం పేరుతో, తక్కువ స్థాయితో ప్రతిసారి సూటిపోటి మాటలతో మాట్లాడుతూ వేధింపులు చేస్తుందన్నారు. పాఠశాలలో జరిగే ప్రతి విషయాన్ని తానే బయటకు చెప్తున్నారని అన్న అనుమానంతోనే వేధింపులు చేస్తున్నారన్నారు. విద్యార్థుల పైన కూడా కక్ష పూర్వకంగా వేధించే వారిని విద్యార్థులు తల్లిదండ్రులు వచ్చినా కూడా వారి ని గౌరవించకుండా అఘోర పరుస్తూ ప్రవర్తించే వారన్నారు. అధ్యాపకురాలికి మూడు నెలల పాప ఉన్నప్పటికీ కూడా ప్రతి క్రాస్ కి క్రమం తప్పకుండా విద్యను బోధించేవారు అన్నారు. మరియు ఇతర అధ్యాపకురాళ్ళని సపోర్టుగా పెట్టుకొని ప్రతి విషయం లో నీకు మెమో ఇస్తాము, నువ్ ఇక్కడి నుంచి వెళ్ళిపో అని తరుచు వేధించే వారని వారన్నారు. ఒక పాఠశాలను క్రమశిక్షణలో పెట్టాల్సినటువంటి ఉన్నత ప్రిన్సిపల్ స్థాయిలో ఇలా వ్యవహరిస్తే రాబోవు రోజుల్లో విద్యార్థులు చదువుకు దూరమై పాఠశాలలను మూసుకోవాల్సి వస్తాయని. కావున ఇప్పటికైనా కూడా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టి కారకులైన ప్రిన్సిపాల్ గారిపై మరియు ఇతర అధ్యాపకులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా



వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఉదయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సేవ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం నిర్వహణ

జంగారెడ్డిగూడెం– డివిజన్ ఇంచార్జ్ – జూలై 8, (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి గౌరవ హరీష్ కుమార్ గుప్త ఐపీఎస్ వారు ఈగల్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి కృష్ణ ఐపీఎస్ వారి యొక్క ఉత్తర్వులను అనుసరించి ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఏలూరు జంగారెడ్డి గూడెం పోలవరం మరియు నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ఈ రోజు ఆపరేషన్ సేవ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారి యొక్క ఆదేశాలపై 08.07.2025 నుండి 12.07.2025 వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా స్కూలు కాలేజీలు విద్యా సంస్థల వంద మీటర్ల దూరంలో ఎటువంటి మత్తు పదార్థాలు గానీ సిగరెట్లు గాని గంజాయి గాని అమ్మకాలు జరగకుండా తనిఖీలను ఏలూరు జిల్లా వ్యాప్తంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ శ్రీ ఎన్ సూరిచంద్రరావు ఏలూరు సి ఆర్ ఆర్ రెడ్డి కళాశాల ప్రాంతంలోనూ మరియు వివిధ ప్రాంతాలలో ఐదు షాపులలో తనిఖీలు నిర్వహించి నిషిద్ధ సిగరెట్లు నిశ్శబ్ద మత్తుపదార్థాలు అమ్మకాలపై దాడులు చేసి స్వాధీనం చేసుకున్నట్లు ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అడ్మిన్ గారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు పిల్లలకు సిగరెట్లు గాని మత్తుపదార్థాలు గానీ అమ్మకాలు జరపరాదని చిన్న పిల్లలకు ఇటువంటి వస్తువులు అనగా సిగరెట్లు మత్తు కలిగించే పదార్థాలు అమ్మకాలు జరపవని బోర్డులను షాపులు ముందు ఉంచాలని జిల్లా ఎస్పీ గారి యొక్క ఆదేశాలపై జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈ తనిఖీలను నిర్వహిస్తున్నట్లు తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలు యొక్క నడవడికపై గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఏదైనా మత్తు పదార్థాలకు అలవాటు పడిన లేదా మత్తుపదార్థాలు సేవించిన యొక్క పిల్లలను డి అడిక్షన్ ద్వారా వారికి వాటికి దూరంగా ఉండేలాగా చర్యలు తీసుకొనబడతాయని ఈ తనిఖీలు మరిన్ని రోజులు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్పి శ్రీ డి శ్రావణ్ కుమార్, ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్ హెడ్ కానిస్టేబుల్ సూర్య చక్ర, ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు 3 టౌన్ ఎస్ఐ రాంబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ఏబీవీపీ ఆవిర్భవ దినోత్సవం



గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జూలై 9 (శుభోదయం న్యూస్): ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారుజులై 9 అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీఆవిర్భావ దినోత్సవం జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్ మాట్లాడుతూ ముందుగానే పలు పలు కళాశాల విద్యార్థులతో శోభయాత్ర నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 800 మంది విద్యార్థులు పాల్గొని జరిగింది నినాదాలు పలుకుతూ అదేవిధంగా విద్యా శక్తి జాతీయ శక్తి అంటూ ముందుకు కదలడం జరిగింది జాతీయత ఊపిరిగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా చేసుకుని విద్యార్థి పరిషత్ గత 77 సంవత్సరాలుగా దేశం కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యారంగ సమస్యల మీద నిరంతరం పోరాడుతూ ఉంది అని వారు అన్నారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పూర్వ కార్యకర్త నాగార్జున , చంద్ర, నగర ఉపాధ్యక్షులు వసీమా?న్, ఏబీవీపీ నాయకులు మన్సూర్, సాయి, ఆర్య , హనుమంతు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు జరిగింది.




# ఉపాధిలో యర్రగొండపాలెం మండలం అవినీతి ఆడ్డ

## అవినీతి సిబ్బందికి అండగా నిలుస్తున్న మండల అధికారులు

యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి – కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్):

ఇంటి దొంగలను ఈశ్వరుడైనా కనిపెట్టలేరనే నానుడి విదితమే. యర్రగొండపాలెం మండలంలో ఇదే జరుగుతోంది. అవినీతికి పాల్పడుతున్న సిబ్బందిపై పిర్యాదులు అందితే చర్యలు తీసుకోవాల్సిన మండలంలో ఉపాధి హామీ పథకం అమలు చేసే ముఖ్య అధికారులే యదేచ్ఛగా సిబ్బందిని ప్రోత్సహిస్తూ నీకెంత నాకెంత అంటూ అవినీతికి పాల్పడుతున్నారు. కూలీలు పనులకు రాకున్నా బోగస్ మస్టర్లు వేస్తూ వారానికి ఒక్కో జాబ్ కార్డు దారుని నుండి 300 చొప్పున వసూల్ చేస్తున్నారు. అయితే ఇదంతా ముఖ్య అధికారి పర్యవేక్షణ లోనే కొనసాగుతోంది. ఇక్కడ అవినీతి బహిరంగంగా జరుగుతోంది ఇక్కడి ముఖ్య అధికారి ఈ మండలంలో దీర్ఘ కాలంగా ఇక్కడే తిష్ట వేయడంతో ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని జనం అంటున్నారు. ఎన్నో యేండ్లుగా ఉపాధిహామీ పథకం అక్రమార్కులకు వరంగా మారుతోంది. పేదలకు ఉపాధి కల్పించేందుకు తీసుకువచ్చిన ఈ పథకంలో 2016 నుంచి 2024 వరకు నిర్వహించిన సోషల్ ఆడిట్‌లో రూ.కోట్లు దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. చేయని పనులకు బిల్లులను సృష్టించి నిధులను పక్కదారి మళ్లించారు. అయితే వాటిని రికవరీ చేయడంలో జిల్లా అధికారులు మీనమేషాలు లెక్కపెట్టుతున్నారు. అవినీతి సిబ్బందిని వెనకేసుకువస్తున్నారు.




జిల్లా అధికారులు ఎర్రగొండపాలెం మండలంలో ఉపాధి హామీలు జరిగిన అవినీతిని గుర్తించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## మరపురాని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘనంగా నివాళు లర్పించిన నైరుతి రెడ్డి

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జులై 9 (శుభోదయం న్యూస్): మరపురాని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి కొనియాడారు మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మెయిన్ రోడ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఆమె ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ ఆయన పాలన రామ రాజ్యమ నీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలన్నారు ఒకటి కాదు రెండు కాదు పేద మధ్యతరగతి రైతులు ప్రతి ఒక్కరూ ఆయన పాలనలో ఎంతో సుఖసంతోషాలతో జీవించాలన్నారు ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్య శ్రీ పథకం రైతన్నలకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రవేశపెట్టిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి చెందుతుందన్నారు ఆయన బాటలోనే ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పయనిస్తున్నారని తన తండ్రి పెట్టిన పథకాలను కూడా ఆయన గత ఐదేళ్లలో కొనసాగించారన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్డు పండ్లు పంపిణీ చేసిన నైరుతి రెడ్డి



గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జూలై 9 (శుభోదయం న్యూస్) : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.

## మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రభాత సేవ నిత్యార్చన పూజా కార్యక్రమాలు

జంగారెడ్డిగూడెం– డివిజన్ ఇంచార్జ్– జూలై 8, (శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో తెల్లవారుఝామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాతసేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం



కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు బారులుదీరి స్వామివారిని దర్శించుకొని, మ్రొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల హనుమద్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తులు శ్రీస్వామి వారి ఆలయము చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద బొర్రంపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వారు ఏర్పాటు చేసిన వైద్యశిబిరం ద్వారా పలువురు భక్తులు వైద్యసేవలు పొందారు. ఈరోజు ఏలూరు జిల్లా పంచాయితీ అధికారిణి శ్రీమతి కె. అనురాధ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, పర్యవేక్షకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక పూజ ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ మండపంవద్ద వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, పర్యవేక్షకులు జె. కృష్ణ వారికి స్వామివారి శేషవస్త్రములు, ప్రసాదములు అందజేశారు. మద్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల, విరాళాల ద్వారా రూ 1,99,207/–లు సమకూరినది. సుమారు 1000 మంది భక్తులకు స్వామివారి నిత్యాన్నదాన సత్రం నందు అన్నప్రసాద వితరణ చేశారని దేవస్థానం కార్యనిర్వాహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు



## ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన ప్రజలకు సంక్షేమ పథకాల పండుగ

### :– ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జూలై 9 (శుభోదయం న్యూస్): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాల పండుగని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంఅన్నారు మంగళవారంఅడుగు కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు పట్టణం 23వ వార్డు నందు పర్యటించడం జరిగింది.. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వార్డ్ లోని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక పేదల ఇంటికి సంవత్సరానికి 3ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించారు, వయోవృద్దులకు 3000వేలు ఉన్న పెన్షన్ 4 వేలకు ఒకేసారి పెంచారు, తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది చదివే పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు ఇచ్చారు అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. వార్డులో ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ఉండగా ఒక మహిళ మాట్లాడుతూ మా ఇంట్లో ఒకరికి పెన్షన్ మా 5 మంది పిల్లలకు తల్లికి వందనం మరియు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందాయని నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యం తోనే వాళ్ళ సమస్య తెలుసుకునేందుకు ఎమ్మెల్యే లు అందరిని చంద్రబాబు నాయుడు ఇంటింటికి పంపుతున్నారని ప్రజా శ్రేయస్సు కొరకు పని చేసే నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని తెలిపారు..ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముదిమాణిక్యం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన జైన ఆహ్లాదిని

చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన జైన భాను కృష్ణ కూతురు జైన ఆహ్లాదిని పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు 12000 రూపాయల విలువ గల నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ టై బెల్టు లు వారి తాత జైన ఆంజనేయులు ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా స్కూల్ టీచర్లు జైన ఆంజనేయులు శాలువాతో సత్కరించి అభినందించారు.ఎక్కడో ఉద్యోగం చేస్తూ ఉన్నపటికీ తన స్వాగ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందాలనే ఉద్దేశ్యంతో తన కూతురు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం అభినందనీయమన్నారు.ఇలాంటి సామాజిక కార్యక్రమాల ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులు సంఖ్య పెరుగుతుదన్నారు ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ,ఉపాధ్యాయులు, గ్రామ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు

## దివంగత సీఎం వైఎస్సార్ చిరస్మరణీయుడు : నేదురుమల్లి





వెంకటగిరి, నియోజకవర్గ%శీ% ఇంచార్జ్ – విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా వెంకటగిరి మంగళవారం నాడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా రంజక పాలనను అందించి ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడని వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. స్థానిక నేదురుమల్లి నివాసం ఎన్ జే ఆర్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి దివంగత సీఎం వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి, కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారుఆరోగ్యశ్రీ ఫీజు, రియంబర్స్మెంట్ వంటి ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని, ఆయన హయాంలో రైతులకు స్వర్ణయోగమని నేదురుమల్లి తెలిపారు. వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ప్రజల కు అవసరమైన ఎన్నో పథకాలను అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు 90% అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ కే దక్కుతుందన్నారు ఆరోగ్యశ్రీ అంటే వైయస్సార్ ఎలా గుర్తుకొస్తారో అమ్మఒడి అంటే వైఎస్ జగన్ గుర్తొస్తారన్నారు 2024 ఎన్నికల్లో 40% ఓట్లు సాధించిన ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి అని, కూటమి పార్టీలు సీట్లు సంపాదించగలిగినాయి గాని ఒక్క పార్టీగా వైఎస్ఆర్సిపి కంటే ఎక్కువ ఓట్ల శాతాన్ని మాత్రం సాధించలేకపోయాయన్నారు ఎన్నికల్లో హామీ ఇవ్వడం గెలిచాక మోసం చేస్తున్న టిడిపి విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైఎస్ఆర్సిపి సంసిద్ధంగా ఉందన్నారు 2014 ఎన్నికల్లో రూ 2000 నిరుద్యోగ భృతి హామీ ఇచ్చి దానిని విస్మరించి 2024 ఎన్నికల్లో రూ 3000 నిరుద్యోగ భృతి ఇస్తామని యువతను కూటమి ప్రభుత్వం మోసం చేసింది అన్నారు మాజీ సీఎం వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల్లో ఫీజు రీయింబర్స్మెంట్ కోసం రూ 4300 కోట్లు ఒకేసారి వెచ్చిస్తే, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది గడిచిన ఇప్పటివరకు రూ 800 కోట్లు మాత్రమే విడుదల చేసిందని విమర్శించారు

అమ్మ ఒడి పథకంలో కోతలు ఉండవని చెప్పి ఆ పథకానికి పేరు మార్చి రూ 2000 కోత పెట్టి రూ 13000 మాత్రమే ఇచ్చి లక్షలాది మందిని మోసం చేశారని తెలిపారు మహిళలకు ఉచిత బస్సు హామీ ఊసే లేదని, గ్యాస్ సిలిండర్లు రావడంలేదని, రైతులకు రైతు భరోసా కు పంగనామం పెట్టడం వంటి కారణాలతో రాష్ట్రంలో ఎవరు సంతోషంగా లేరన్నారు

మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో తాను రెడ్ బుక్ లో పేరు రాసుకుంటున్నానని చెప్పి , రెడ్ బుక్ రాజ్యాంగాన్ని రచించి అధికారంలోకి వచ్చిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం బదులు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు డాక్టర్ బొలిగర్ల మస్తాన్ యాదవ్, మున్సిపల్ చైర్పర్సన్ నక్క భానుప్రియ, వైస్ చైర్మన్ సేతు రాశి బాలయ్య, నాయకులు నక్క వెంకటేశ్వరరావు, చిట్టేటి హరికృష్ణ, పట్టణ కన్వీనర్ పులి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో

## కూటమి ప్రభుత్వం విఫలం

### -మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఎన్నికల ముందు సూపర్ సిక్స్ , పలురకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆయా హామీలు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని కదిరి బాబురావు విమర్శించారు.మంగళవారం కనిగిరి లోని పవిత్ర ఫంక్షన్ హాల్ లో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పై కనిగిరి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ప్రకాశం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే ,బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ,కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తో కలిసి కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు.ముందుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హామీలు అమలు చేస్తామని బాండ్లపై సంతకాలు చేసి మహిళలకు, నిరుద్యోగ యువతీ యువకులకు,రైతులకు, ప్రజలను మోసం చేశారని అన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం ద్వారా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పచ్చి అబద్ధాలు ఆడి అధికారం దగ్గించుకున్నారని అన్నారు.సుపరిపాలన తొలి అడుగు పేరుతో ఇంటింటికి తిరిగే తెలుగుదేశం నాయకులని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎందుకు అమలుచేయలేదో నిలదీయాలని కోరారు.



# జనహృదయ మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో ప్రజలకు చరిత్రలో నిలిచే విధంగా అనేక ప్రజాసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కనిగిరి మాజీ శాసన సభ్యులు, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. మంగళవారం కోయిలంపాడు గ్రామంలో వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకల్లో కదిరి బాబురావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వైసీపీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజల ఆర్థిక సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని అందులో భాగంగానే రైతురుణమాఫీ ,ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్ ,108 సేవలు,జలయజ్ఞం, పలు సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి సరికొత్త సంక్షేమ పథకాలు సృష్టించి అన్ని వర్గాల ప్రజలకు కులమతాలకు, పార్టీలకు అతీతంగా అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ బుజ్జి,ఎంపిటిసి గోను వెంకటేశ్వర రెడ్డి,గోను



చంద్రశేఖర్ రెడ్డి, ఎలిక నాగేశ్వర రావు, గోను రాజశేఖర్ రెడ్డి,చోడ ఆదినారాయణ, శ్రీనివాసులు, నున్నా నారాయణ, ఇరగని మాధవ రావు,ఖాదర్ భాషా,జైలా, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తుంది కార్యక్రమం

దోర్నాల, మండల రిపోర్టర్ – ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం లోని పెద్ద బొమ్మలాపురం మరియు బోడె నాయక్



తండా గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ముందుగా గ్రామలలో సాగు చేసిన ప్రత్తి, అరటి పంటలను క్షేత్ర పర్యటన చేసి రైతులకు పలు సూచనలు చేసారు. ప్రస్తుతం గ్రామాలలో పత్తి పంట 300 ఎకరాలు సాగులో ఉన్నది. కాబట్టి పత్తి సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా వాతావరణ భీమా కింద ఎకరానికి రూ :2100/- చొప్పున పంటల భీమా చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం పత్తి పంట వర్షా భావ పరిస్థితి ఉన్నది కాబట్టి రైతులు పై పాటుగా యూరియా ఎకరానికి 2 కేజీ ల చొప్పున పై పాటు గా పిచికారీ చేయాలనీ, అలాగే పత్తి పంట లో అక్కడక్కడా మెగ్నీషియం లోపాన్ని గమనించడం జరిగింది. ఈ సూక్ష్మ దాతు లోపనికి మెగ్నీసియం సల్ఫేట్ ఎకరానికి 1 కేజీ చొప్పున పిచికారీ చేయాలనీ రైతులకు తెలియజేయడం జరిగింది.

అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ది పొందని రైతులు రైతు సేవా కేంద్రం నందు దరఖాస్తు ఈ నెల 12 వ తేది లోపల చేసుకోవాలని తెలిపారు. అలాగే మిరప పంట కు ప్రాథ్యామ్నాయ పంట గా మొక్కజొన్న, కంది పంటలు సాగు చేయాలనీ తెలిపారు.



ఈ కార్యక్రమం లో ఏఈవో చైతన్య కుమార్, పట్టు పరిశ్రమ టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు నాయక్, విహెచ్ ఏ నీలా నాయక్, ఏపీసీఎన్ ఎఫ్ సిబ్బంది మరియు బొమ్మలాపురం రైతులు బోడే నాయక్ తాండ రైతులు పాల్గొన్నారు

# వైయస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన వైఎస్ఆర్సిపి నాయకులు





కనిగిరి, మండలం రిపోర్టర్ – రమేష్ (శుభోదయం న్యూస్): మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా కనిగిరి చెక్ పోస్టు వద్ద గల వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కటింగ్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన వైఎస్ఆర్సిపి నాయకులు గంగసాని హుస్సేన్ రెడ్డి యాదాల సాయికిరణ్ చప్పిడి సుబ్బయ్య ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందించిన గొప్ప ప్రజానాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారని కొనియాడారు..సుదీర్ఘ పాదయాత్ర లో పేదవాడి గుండె చప్పుడు పసిగట్టిన దార్శనికుడు వైయస్ఆర్ అని అన్నారు..వ్యవసాయాన్ని పండుగ చేసే ఉచిత విద్యుత్, బంజర నేలను సస్యశ్యామలం చేసే జలయజ్ఞం, పేదలను విద్యావంతులు చేసే ఫీజు రీయింబర్స్మెంట్, పేదల వైద్యానికి భరోసానిచ్చే ఆరోగ్యశ్రీ,ఆపత్కాలంలో ఆదుకొనే 108 వంటి పథకాలతో ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించారని, ఆయన పథకాలు దేశానికే మార్గదర్శకాలు అయ్యాయన్నారు..వైయస్ఆర్ గారి పాలనను ఆదర్శంగా తీసుకొని ఆయన తనయుడు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి వాటిని కొనసాగించారన్నారు..రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం పాలన గాడితప్పిందని, ఎన్నికల ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కుంటి సాకులు చెపుతున్నారని వారు ధ్వజమెత్తారు. అందరూ సమిష్టిగా కష్టపడి 2029లో కనిగిరిలో పార్టీ జెండా ఎగురవేసి మళ్ళీ జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకుందమని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న పేద ప్రజల దేవుడవయ్యా మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జూలై 9 (శుభోదయం న్యూస్): రాజన్న పేద ప్రజల దేవుడవయ్యా అంటూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఆయన కుమార్తె నైరుతి రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మంగళవారం ఘన నివాళులర్పించారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మెయిన్ రోడ్ లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి ఆయన కూతురు నైరుతిరెడ్డి నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన లో రాష్ట్ర ప్రజలు ఎంతో లబ్ధి పొందాలన్నారు రైతన్నలకు ఉచిత విద్యుత్ పథకాన్ని ఆయన ప్రవేశపెట్టా రాణి పేద విద్యార్థులకు ఫీజు నెంబర్స్ మెంట్ పథకం ద్వారా డాక్టర్లు ఇంజనీర్లు ఐపీఎస్ ఐఏఎస్ అధికారులు కూడా అయ్యారని పేద ప్రజలకు లక్షలాది రూపాయల కార్పొరేట్ వైద్యాన్ని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా అందించారన్నారు 108 అంబులెన్సును కూడా ఆయన చలువే ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ఆయన హయాంలో దిగ్విజయంగా జరిగాయి హంద్రీనీవా పథకం ద్వారా రాయలసీమకు కృష్ణా నది నీళ్లను తెప్పించి ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి చెందుతుందన్నారు.



# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా వైయస్సార్ సమాధి వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మరియు కడప జిల్లా ఇన్చార్జి మూసాని శ్రీనివాసరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి డిసిసి జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్ జమ్మలమడుగు ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి ప్రొద్దుటూరు ఇంచార్జ్ ఇర్ఫాన్ కమలాపురం ఇన్చార్జి అశోక్ కుమార్ రెడ్డి సుశీల్ కుమార్ హరి ప్రసాద్ గఫార్ డిసిసి జనరల్ సెక్రెటరీ అచ్యుతరాజు బద్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష, బద్వేల్ పట్టణ అధ్యక్షుడు పగడాల నరసింహ, బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ,గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# షాపులపై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు

పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్ గారి ఆధ్వర్యంలో పామూరు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ టి. కిషోర్ బాబు పట్టణంలోని స్కూల్స్ మరియు కాలేజీలకు 100 మీటర్ల దూరంలోపు ఉన్న షాపులలో నిషేధమైనటువంటి



పొగాకు సంబంధించిన పదార్థాలైన గుట్కా, సిగరెట్లు వంటి పదార్థాలను విక్రయించిన లేదా సేవించిన వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే పలువురికి జరిమానా విధించినట్లు, ఎక్కడైనా గంజాయి మరియు ఇతర మొత్తుపదార్థాలును అమ్మినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలపడమైనది.

# తెలుగుదేశం ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం

-సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహరెడ్డి గారి అదేశాలమేరకు, 273, 274 బూతుల పరిధిలో "సూపరిపాలనలో తొలి అడుగు" ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరిస్తూ ఆర్థిక ప్రయోజనం పొందిన లబ్ధిదారులతో జిపిఎస్ లొకేషన్ షేర్ చేస్తూ ముందుకు సాగారు ఈ కార్యక్రమంలో అమీర్జాన్, తోట రవికుమార్, మండ్ల రమణయ్య,నొస్సం నాగేంద్రా చారి, అంచురి వెంకటరెడ్డి, చిన్న హజరత్, ఓగూరు నరసింహారావు, ఇర్రి శ్రీనివాసులు, డోలా శేషాద్రి,టిడిపి నాయకులు పాలపర్తి రమణయ్య, బూత్ కన్వీనర్ పాలపర్తి రాంబాబు, గంధం హరిబాబు మరియు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం

**బలిజ పాలెం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు - మండల అధ్యక్షులు పువ్వాడి**



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్):

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ శ్రీ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గారి ఆదేశాల ప్రకారంబలిజిపాలెం పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వములు చేసిన పథకం వివరిస్తూ ఆర్థిక ప్రయోగం పొందిన లబ్ధిదారులతో జిపిఎస్ లొకేషన్ షేర్ చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, గ్రామ పార్టీ అధ్యక్షులు రెగలగడ్డ కోటయ్య భూత్ ఇంచార్జ్ నున్న కమల్, మహేంద్ర గోగిశెట్టి రమేష్, రేగలగడ్డ మాలకొండయ్య మరియు కె ఎస్ ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# బొట్ల గూడూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించిన అడుసుమల్లి

పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్):

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ శ్రీ ముక్కు నరసింహ రెడ్డి గారి ఆదేశాల ప్రకారం బోట్లగూడూరు పంచాయతీలోని బూత్ నెంబర్ 294 లొ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రగొల బాల, బొట్లగూడూరు నీటి సంఘం అధ్యక్షులు కమ్మ ప్రసాదు,గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి వెంకటేశ్వర్లు ,కోటపాటి రాజా ,భూత్ ఇంచార్జి కోటపాటి గోపాల్ ,ఆవులూరి మురళి శ్రీనివాసరావు, కోటపాటి వెంకటేశ్వర్లు, కోట శీను ,కల్లూరి మాలకొండయ్య మరియు కె ఎస్ ఎస్ సభ్యులు పాల్గొన్నారు.



# కోటంచ జాతర హుండీల లెక్కింపు ఆదాయం రు.10,45,963

## ఆలయ ఈవో ఎస్ మహేష్



రేగొండ, మండల రిపోర్టర్ - మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): రేగొండ మండలంలోని కొడవటంచ లోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం హుండిల ద్వారా మొత్తం రూ. 10 లక్షల 45 వేల 963 ల ఆదాయం సమకూరిందని ఆలయ ఏవో ఎస్ మహేష్ తెలిపారు.శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానము కొడవటంచ గ్రామము నందు మంగళవారం రోజున ఉదయం.09-00 గంటలకు శ్రీ స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీలను విప్పి లెక్కించగా నోట్లు రూ.9,57,940-00, నాణెములు రూ. 88,023-00 లు మొత్తం రూ. 10,45,963-00 లు వచ్చినవి కాగా హుండీలో వచ్చిన విదేశీ నోట్లు, వెండి బంగారు వస్తువులను తిరిగి హుండీలో వేయడం జరిగిందని ఈవో మహేష్ పేర్కొన్నారు. స్వామి ఆలయ హుండిలు ప్రముఖుల మధ్యన విప్పి లెక్కించడం జరిగిందన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పరకాల డివిజన్ దేవాదాయ శాఖ పర్యవేక్షకులు నందం కవిత, ఆలయ కార్యనిర్వాహణాధికారి (ఈవో) యస్. మహేష్,ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ధర్మకర్తలు యం, శ్రీధర్, యం. ఓంకార్, ఎ. రమేష్, యస్. సుదర్శన్, కె. జోగేందర్, ఇల్లి కళావతి-రవి, బి. మల్లయ్య, కె. సాంబయ్య, ఎం. ఐలయ్య, ఎ. సంపత్ గ్రామ పెద్దలు కె. సంపత్ రావు, డి. శ్యామ్ రావు, ఆలయ పూజారులు, కొడవటంచ భజన బృందం వారు, నిమ్మల రాజు వారి భజన బృందాలు, గ్రామ ప్రజలు పాల్గొని లెక్కించారన్నారు. లెక్కింపు కార్యక్రమంలో భాగంగా ఆలయ సిబ్బంది గోరంట్ల శ్రావణ్, కొమ్రరాజు రవి, సొన్నాయిల సుధాకర్, నాగుల సుదర్శన్, బోసు రవి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం చించోలి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. అలగే నిర్మాణం మొదలు కానీ ఇండ్లు మొదలుపెట్టాలని ఆవిడ సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో గ్రామ పంచాయతీ కార్యదర్శి లు అధికారులు పాల్గొన్నారు.

# బీర్కూర్ మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): ఈరోజు మహిళా శక్తి సంబరాలలో భాగంగా మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశం లో గ్రామంలో కొత్త సంఘాలు ఏర్పాటు, వికలాంగుల సంఘాలు, 60 సంవత్సరాల పై బడిన వారికీ పెద్దల సంఘాలు ఏర్పాటు ప్రభుత్వం మహిళలకు ఆదాయభివృద్ధి కొరకు చిన్న చిన్న వ్యాపారం కొరకు బ్యాంకు రుణాలు, స్త్రీ నిది ఋణం మరియు ప్రమాద బీమా, లోన్ బీమా సౌకర్యం కల్పించడం జరిగింది, వనమహోత్సవం లో ఇంటి దగ్గర మొక్కలు నాటడం, మార్కెటింగ్, కార్యక్రమం, విద్యార్థులకు యూనిఫామ్ కుట్టడం, 2025-2026 కార్యాచరణ 100% రికవరీ, రుణాలు అందించాలని చేయడం జరిగింది, ఈ సమావేశంలో అధ్యక్షురాలు సుభద్ర,ఎంపీడీఓ ఎస్ఐఆర్, డీపీఎం సాయిలు, ఏపీఎం, ఏపిఓ జీపీ సెక్రటరీ, సిసిఎస్, వివోఏఎస్. అధ్యక్షురాలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల గెలుపే లక్ష్యం

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

వైరా, జులై 8, రిపోర్టర్ - నవీన్ (శుభోదయం న్యూస్):
ఇటీవల కాలంలో హైదరాబాద్ గాంధీభవన్లో జరిగిన ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. దాంట్లో ముఖ్య ఉద్దేశం ప్రతి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో మండల కేంద్రాలలో మొత్తం పార్టీ క్యాడర్ను పిలిచి రేపు జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సమీక్ష సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి సంక్షేమ పథకాలు అందించే విధానం గురించి అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధిని గత పదివేల పరిపాలల్లో బిఆర్ఎస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో వివరించి రేపు స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఏఐసిసి మల్లికార్జున ఖర్గే వివరించమని చెప్పడం జరిగింది దాంట్లో భాగంగానే ఈరోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వారు ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో తిరిగి సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నారు. వారు ఈ యొక్క స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావం ను ప్రారంభించిన తరుణం రేపు ఈ జిల్లా వ్యాప్తంగా అన్ని స్థానిక సంస్థల ఎన్నికలు గెలుపే లక్ష్యంగా మా ఎమ్మెల్యేల సహకారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల వారి సూచన మేరకు పార్టీ బలోపేతం కొరకు మేమంతా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వివరించినారు
ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిసిసి మెంబర్ వడ్డే నారాయణరావు, ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, అదే జిల్లా విధంగా అనుబంధ సంఘాల అధ్యక్షులు, దొబ్బల సౌజన్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, వెజెండ్ల సాయి, నాయకులు బోళ్ళ గంగారావు, జెర్రిపోతుల అంజని, పమ్మి అశోక్, పణితి శ్రీను, వీరంశెట్టి సీతారాములు, దర్నా రాజశేఖర్, రంగ జనార్ధన్, తెళ్ళురి వీరయ్య, పెద్దపోలు లక్ష్మయ్య, తోటకూర గోపి, నారపోగు రవి, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతంగాన్ని కంటికి రెప్పలగా కాపాడింది తొలి సిఎం కేసీఆర్

## మాజీ సిఎం కేసీఆర్ ని కలసిన రామగుండం మాజీ శాసన సభ్యులు

## పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): తెలంగాణ రైతంగాన్ని కంటికి రెప్పలగా చూసింది కేసీఆర్ అని వారి పాలనలో తెలంగాణ రైతులంతా రాజులుగా బతికారన్నారని రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. రైతులకు ఎవరు ఏం చేశారో చర్చిద్దామన్న రేవంత్ ఛాలెంజ్ను స్వీకరించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు హైదరాబాదు సోమజిగూడ ప్రెస్ క్లబ్ లో చర్చ చేద్దామన్నా నేపథ్యంలో మంగళవారం హైదరాబాదు లో తొలి సిఎం కేసీఆర్ ని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్నదాతలకు అండగా నిలిచింది కేసీఆర్ మాత్రమే అన్నారు.రేవంత్ పాలనలో రైతులకు చేసింది ఎమి లేదన్నారు. యావత్తూ తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ పాలనను తిరిగి కోరుతున్నారన్నారు.

# బాలసముద్రం సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో రామానాయక్



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):
తనకల్లు మండలం బాలసముద్రం గ్రామం లోని సచివాలయాన్ని తనకల్లు ఎంపీడీవో రామానాయుడు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు పట్టిని తనిఖీ చేసి ఉద్యోగులు సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని ఆయన అన్నారు. ఆయన వెంట కార్యదర్శి ఆంజనేయులు, వెల్ఫేర్ అసిస్టెంట్ బాబా, తదితరులు ఉన్నారు.

# జై గణేశా భక్త సమితికి రాష్ట్ర ముఖ్య సలహాదారులుగా మరియు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా అరగింటి శారద నియామకం



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జూలై 8 : తోటి మనిషికి సహాయం, వివిధ రంగాల్లో పట్టుదల, కృషికి మారుపేరైన అరిగింటి శారద అక్కను జై గణేశా భక్త సమితి రాష్ట్ర ముఖ్య సలహాదారులు మరియు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క నియామకం నాపై ఎంతో భక్తితో కూడిన బాధ్యతను పెంచింది. సమాజంలో భక్తి మార్గంలో నడిచే అందరికీ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ యొక్క పదవికి నన్ను నియమించిన జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ చారి గారికి, మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

## -ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):
మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకము, ఆంధ్రప్రదేశ్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ , అధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు.కదిరి నియోజకవర్గం ముత్యాలచెరువు గ్రామ పంచాయితీ కట్ల తండా గ్రామానికి చెందిన శ్రీ వెంకట నాయక్ ఒక ఎకరా 40 సెంట్లు పొలం నందు మామిడి మొక్కలు ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటారు.

# వైయస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పూల శ్రీనివాసరెడ్డి

తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): నల్లచెరువు మండలం,బొమ్మిరెడ్డి పల్లి, డాబా హొటల్ నందు వైఎస్ఆర్ విగ్రహానికి నల్లచెరువు మండల వైసీపీ శ్రేణులు తో కలిసి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస రెడ్డి పూల మాలలు వేసి దివంగత నేత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఘన నివాళి అర్పించారు. అనంతరం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, కేక్ కటింగ్ చేసి నాయకులు ఒకరికి ఒకరు తినిపించుకుని, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని నలుమూలల నుండి వచ్చిన వైసీపీ శ్రేణులకు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీసీ రాజకీయ జేఏసీలో భారీగా చేరికలు

## బీసీ రాజకీయ జేఏసీ రాష్ట్ర నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్



మహబూబాబాద్, (శుభోదయం న్యూస్):
తెలంగాణలో బీసీ హక్కుల సాధన కోసం తీన్మార్ మల్లన్న గారి ఆధ్వర్యంలో ఏర్పడిన బీసీ రాజకీయ జేఏసీలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ యువత భారీగా చేరికలు కొనసాగిస్తున్నారని బీసీ రాజకీయ జేఏసీ రాష్ట్ర నాయకులు వరిపల్లి అనిల్ కుమార్ తెలిపారు.ఇప్పటికే బీసీ రాజకీయ జేఏసీ చైర్మన్ హరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలో నుంచి బీసీ యువ నాయకులు నెల్లుట్ల అజయ్ కుమార్, కిరణ్, ప్రవీణ్ తదితరులు బీసీ రాజకీయ జేఏసీలోకి చేరి బలాన్ని చేకూరుస్తున్నారని తెలిపారు.బీసీ రాజకీయ జేఏసీ '2028 బీసీ సీఎం' నినాదంతో ముందుకు సాగుతూ బీసీలకు రాజకీయాధికారాన్ని సాధించే దిశగా కృషి చేస్తుందన్నారు.అలాగే, "ఇన్నాళ్లుగా అగ్రవర్ణాల ఆధిపత్యం వల్ల బీసీలు తమ హక్కులు, ఉద్యోగాలు, రాజకీయాల్లో హక్కులు కోల్పోతున్న పరిస్థితిని తీన్మార్ మల్లన్న గారి నాయకత్వంలో మార్చే సమయం ఆసన్నమైంది. బీసీల రాజ్యం కచ్చితంగా సాధిస్తాము," అని అనిల్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు

# పాల సంఘం చైర్మన్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామ పాల సంఘం నూతన చైర్మన్ గా బిఆర్ఎస్ అభ్యర్థి మల్లం కిష్టయ్య గౌడ్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మంగళవారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో నూతన చైర్మన్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కూచిమల్ల నాగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, గ్రామశాఖ అధ్యక్షులు కలుకూరి రాములు, మాజీ చైర్మన్లు బూడిద పాపయ్య,నానమాల ఉప్పలయ్య,చెవ్వ వెంకటేశం,గట్టు పాపయ్య,మందుల కృష్ణ,మారబోయిన పరశురాములు, కడవేరి యాదగిరి, డైరెక్టర్లు గుండు లక్ష్మమ్మ,బూడిద రామచందర్, ఉపాధ్యక్షులు బూడిద స్వామి,పిట్టల కుమార్,ప్రధాన కార్యదర్శి నాగిళ్ల యాదగిరి,యూత్ అధ్యక్షులు మల్లం నరేష్,బిఆర్ఎస్ నాయకులు ఉక్కుర్తి యాదయ్య,బూడిద రాజ్ కుమార్,ఎడవెల్లి రవి,పరకాల దశరథ, బూడిద రాజు,బత్తెపు రవి తదితరులు పాల్గొన్నారు.



# రిక్షా కార్మికులను అవుట్ సోర్సింగ్ కార్మికులుగా గుర్తించండి

## -కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న రిక్షా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో కమీషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో 50 డివిజన్లలో ఇంటింటి చెత్త సేకరణ చేసే రిక్షా, ట్రాలీ కార్మికులు 118 మంది వరకు ఉన్నారని, కార్మికుల సంఖ్య తక్కువ ఉండటం వలన, వారి పై పని భారం పెరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారని , ఈ మధ్యనే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ని రాష్ట్ర ప్రభుత్వం పెంచి నందున, ప్రస్తుతం 50 డివిజన్ల కు గాను 60 డివిజన్లు పెంచడం వల్ల పని విస్తరణ పెరుగుతున్నదని, కార్మికుల సంఖ్య తక్కువ ఉండటం వలన అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. కనుక కార్మికుల సంఖ్యను పెంచాలని ఆయన కమీషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు అదేవిధంగా ప్రస్తుతము ఉన్నటువంటి కార్మికులకు ఇస్తున్న జీతాలు అతి



తక్కువ గా చెల్లిస్తున్నారని, కనుక వీళ్ళకు కనీస వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు, అలాకాకుండా రాక్ పిక్కర్ కార్మికులను అవుట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించి అన్ని డివిజన్లో కార్మికుల పని విభజన చేసి అందరికీ సమానమైన జీతాలను అందించ వలసిందిగా ఆయన కోరారు. నిత్యం ఈ పని పైనే ఆధారపడి జీవించే బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళ కార్మికులే కనుక వీళ్ళ జీతాలను రివాల్వింగ్ పండుతో సరిపెట్టకుండా కనీస వేతనాలు అమలయ్యే విధంగా కార్పొరేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి కార్మికులు పారిశుద్ధ్య ఇంటింటి చెత్త సేకరణ తోపాటు వార్డులో వూడవటం,



ట్రాక్టర్ పైన వెళ్లడం, కాలువలు మరియు ఇతర పనులకు కూడా ఇంటింటి చెత్త కార్మికులను వాడుకుంటున్నారని, వీరికి సంబంధించిన సంక్షేమాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. దీనివల్ల కార్మికులు అనారోగ్యాలకు గురవుతున్నారని, వీరికి కనీస వైద్య సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నదని ఆయన పేర్కొన్నారు. అదే విధముగా కొంత మంది డ్రైవర్లు, ఒక్కరిద్దరు సూపర్వైజర్ లు వారి నోటికి వచ్చిన విధంగా మాట్లాడడం మహిళా కార్మికులను అగౌరవం పరచడం సరైంది కాదని, మహిళా కార్మికులను వేదింపులకు గురి చేస్తున్న వారిని ప్రభుత్వం పరంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు

## యూత్ కాంగ్రెస్ నియోజక వర్గం అధ్యక్షుడు నాజీముద్దీన్ ఆధ్వర్యంలో

రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్): రామగుండము నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా, గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు నాజీముద్దీన్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలనలో చేసిన వైఎస్ రాజశేఖర రెడ్డి అగ్రగామి సేవలను స్మరించుకొని, ఆయన జీవన భాగస్వామ్యాన్ని చర్చించడం జరిగింది. ఆయన అద్భుత సేవలు: డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి రాష్ట్ర పాలనలో ప్రవేశపెట్టిన నిధుల కేటాయింపు, విద్య, ఆరోగ్య, శోషణ, రైతుల సంక్షేమం వంటి అంశాలలో చేసిన విశేష సేవలకు చిరపరిచితులు. ఆయన కేవలం రాజకీయ నాయకుడే కాకుండా ప్రజల హితా సేలు చేయడంలో తన ప్రత్యేకతను చూపిన మహనీయుడు. పేదలు, రైతులు, యువత, మహిళల కోసం చేసిన విధానాలు, ప్రాజెక్టులు ఆయనను మరింత ప్రజాదరణ పొందిన నాయకుడిగా నిలబెట్టాయి. జయంతి వేడుకలు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గోదావరిఖని మెయిన్ చౌరస్తా లో ఏర్పాటైన ఈ వేడుకలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు నాజీముద్దీన్ మాట్లాడుతూ, “వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజా పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి, అవి ప్రజల జీవితాలను మార్చేశాయి. ఆయన ప్రతిభ, దేశభక్తి, ప్రజల పట్ల ప్రేమ ప్రజా నాయకత్వానికి ఆదర్శంగా నిలిచాయి. అని పేర్కొన్నారు. ప్రత్యేక గుర్తింపు ఈ కార్యక్రమంలో, వైఎస్ రాజశేఖర రెడ్డి సేవలను స్మరించేందుకు జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువత, ప్రజా నాయకులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. అలాగే, యువతను ప్రేరేపించే అంశాలపై స్నేహపూర్వక చర్చలు కూడా నిర్వహించారు. యువతకు పిలుపు నాజీముద్దీన్ ఈ సందర్భంలో యువతకు పిలుపునిస్తూ, వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రేరణతో, మనం యువతలో కొత్త మార్పులు తీసుకురావాలి. ప్రజల అభ్యున్నతికి శ్రమించాలి. మనం వారు చూపించిన మార్గంలో ప్రయాణించాలి. అని అన్నారు. సామాజిక సేవలు మరియు ప్రాముఖ్యత ఈ కార్యక్రమం వైఎస్ రాజశేఖర రెడ్డి సామాజిక సేవలు మరియు ప్రాముఖ్యతను కొత్త తరానికి పరిచయం చేసే ఉద్దేశ్యంతో జరిగింది. జయంతి సందర్భంగా తీసుకున్న తీర్మానాలు ప్రజల సమగ్రాభివృద్ధికి మరింత దారితీస్తాయని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా కృషి ఈ వేడుకలో అన్ని వర్గాల ప్రజలు, యువత, మహిళలు మరియు రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాజశేఖర రెడ్డి పాలన ప్రజల జీవన



ప్రమాణాలు మెరుగు పరిచాయి, అని వారి సేవలను స్మరించుకుని, యువతకి ప్రేరణ ఇచ్చే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కూటమి నిర్ణయించింది. భవిష్యత్తు దృష్టి వచ్చే రోజుల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారి ప్రజా న్యాయం ను కొనసాగిస్తూ, ఏప్రిల్ నెలలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని, యువతను ఆకట్టుకోవడానికి యువకులపై దృష్టి పెట్టాలని నాజీముద్దీన్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# భారతీయ మజ్దూర్ సంఘ్ జూలై 09, 2025 న జరిగిన సమ్మెకు దూరం

రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్): భారతదేశంలోని కొన్ని కార్మిక సంఘాలు కార్మిక నియమావళికి సంబంధించి జూలై 09, 2025న దేశవ్యాప్తంగా సమ్మె చేయాలని నిర్ణయించాయి. భారతీయ మజ్దూర్ సంఘ్ ఈ సమ్మెలో పాల్గొనదు. యతి పతి సారంగపాణి జనరల్ సెక్రటేరి బి ఎం ఎస్ 2019 మరియు 2020 సంవత్సరాల్లో దేశంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో భారత ప్రభుత్వం 04 కొత్త కార్మిక చట్టాలను రూపొందించింది. దీని కింద 29 కార్మిక చట్టాలను నాలుగు కొత్త కార్మిక చట్టాలలో చేర్చారు మరియు ఈ క్రింది విధంగా పేరు పెట్టారు: వేతనాల కోడ్ 2019, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తి భద్రత ఆరోగ్యం మరియు పని స్థితి కోడ్ 2020, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020. భారతీయ మజ్దూర్ సంఘ్ రెండు కార్మిక కోడ్‌లను స్వాగతించింది, వేతనాల కోడ్ 2019 మరియు సామాజిక భద్రత కోడ్ 2020. వేతనాల కోడ్ 2019 మరియు సామాజిక భద్రత కోడ్ 2020 చారిత్రాత్మక కోడ్‌లు, వీటిలో మొదటిసారిగా, కేంద్ర ప్రభుత్వానికి కనీస వేతనాన్ని నిర్ణయించే హక్కు ఇవ్వబడింది మరియు రాష్ట్రాలలో దీనికి సమానమైన లేదా అంతకంటే ఎక్కువ కనీస వేతనాలను నిర్ణయించే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వబడింది. ఈ కోడ్ కింద, ప్రతి 5 సంవత్సరాలకు కనీస వేతనాన్ని పెంచవచ్చని కూడా ప్రస్తావించబడింది. గతంలో, నోటిఫైడ్ ఉపాధిలో పనిచేసే కార్మికులకు మాత్రమే కనీస వేతనాలు లభించేవి, ఇప్పుడు ఇది మార్చబడింది మరియు ఎక్కడైనా 8 గంటలు పనిచేసే ఏ కార్మికుడైనా కనీస వేతనాలు పొందేందుకు అర్హులు అవుతారు. అదేవిధంగా, సామాజిక భద్రతా నియమావళి 2020 ప్రకారం, గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ కార్మికులకు మొదటిసారిగా సామాజిక భద్రత కల్పించబడింది. అనారోగ్యం లేదా ప్రమాదం సంభవించినప్పుడు, ఏసిక్ లో ఉద్యోగికి నిర్దేశించిన సహకార మొత్తాన్ని డిపాజిట్ చేయని పక్షంలో కార్మికుడికి ఏసిక్ ఆసుపత్రి చికిత్స అందించదు. ఇప్పుడు ఈ కొత్త కోడ్ ప్రకారం, సూచించిన సహకార మొత్తాన్ని సంస్థ ఏసిక్ లో జమ చేయకపోయినా, కార్మికుడికి అనారోగ్యం లేదా ప్రమాదం సంభవించినప్పుడు, అతని పూర్తి చికిత్సను ఏసిక్ ఆసుపత్రి నిర్వహిస్తుంది, ఇది ఈ కోడ్ యొక్క గొప్పతనం. పైన పేర్కొన్న కారణాల వల్ల, భారతీయ మజ్దూర్ సంఘ్ పైన పేర్కొన్న రెండు కార్మిక కోడ్‌లను మరియు మిగిలిన రెండు కార్మిక కోడ్‌లను అంటే ఐర్ 2020 మరియు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితులపై కోడ్‌ను స్వాగతించింది అని తెలిపారు. ఆర్ జి–1 కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్జీ–1 ఉపాధ్యక్షుడు కర్రావుల మహేష్,సెక్రటేరి సాయవేణి సతీష్,ట్రెజరర్ నర్సింహులు, పిట్ సెక్రటేరిలు పల్లే శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య,వెంకటస్వామి పాల్గొన్నారు.



# ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకునే అవకాశం

## లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్



అనంతగిరి, జూలై. 08 (శుభోదయం న్యూస్): తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్లు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జులై 11 వరకు మాత్రమే ఉన్నదని ఇంకా కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్నదని లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు వారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారు పదవ తరగతి పూర్తి చేసుకునే అవకాశం కలదు ఎలాంటి విద్యార్హత లేకున్న పది రాసుకునే అవకాశం కలదు ,పది పాస్ అయిన వారు ఇంటర్ ఒక్క సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం ఉన్నదని చెప్పారు ఈ అవకాశం మళ్లీ రాదని వెంటనే అడ్మిషన్ తీసుకోవాలని వారు కోరారు ఇంటర్లో గ్రూపులు ఎంపీసీ బైపిసి హెచి సిఇసి సైన్స్ మరియు ఆర్ట్ ఇంగ్లీషు మరియు తెలుగు మీడియాలలో అడ్మిషన్లు పొందవచ్చు అని పదవ తరగతికి రాయడం చదవడం వచ్చి 14 సంవత్సరాలు నిండిన వారు పదో తరగతి పూర్తి చేసే అవకాశం కలదు అని అన్నారు పది పాస్ అయిన వారు ఇంటర్ కేవలం ఒకే సంవత్సరం పూర్తి చేసుకున్న అవకాశం కలదు అని అడ్మిషన్లకు మరిన్ని వివరాలకి లక్ష్య డిస్టెన్స్ అకాడమీ బ్రిలియంట్ స్కూల్ పక్కన నయా నగర్ కోదాడ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9542 10 7771, 7981 528312..

# మతి భ్రమించి మాట్లాడుతున్నా మల్లయ్య యాదవ్

## మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి

అనంతగిరి, జూలై 08, (శుభోదయం న్యూస్): అనంతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గత పాలనలో అవినీతి అక్రమాలు రాజ్యమేలయన్నారు. ప్రజా ప్రభుత్వంలోమంత్రిగా,ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన నిత్యం పాటుపడుతున్న వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటని దుయ్యబట్టారు. నువ్వు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో టోకెన్ల రూపంలో మట్టి దందా ఇసుక దందా గంజాయి దందా చేసిన సంగతి ప్రజలు మర్చిపోలేదని అన్నారు. నీ హయాంలో చేసిన అవినీతి అక్రమాలకు ప్రజలు బుద్ధి చెప్పి సుమారు 60 వేలకు పైగా మెజారిటీతో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి విజయం సాధించిన సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు. ఉనికి కోసం ప్రభుత్వ సంక్షేమపథకాలపై నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాలనపై అవాకులు చవాకుల పేలితే కాంగ్రెస్ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. అవినీతి రహితంగా ప్రశాంతమైన వాతావరణంలో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులేని పార్టీపై దృష్టి సారిస్తే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బుర్ర పుల్లారెడ్డి, డేగ కొండయ్య, బానోతు బాబు నాయక్, పాకనాటి రాఘవరెడ్డి,ఈదుల కృష్ణయ్య, వేనేపల్లి వెంకటేశ్వరరావు,హనుమంతుల వెంకటయ్య, గుర్రం వెంకటరెడ్డి, కృష్ణా నాయక్ నాగిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి రామకోటయ్య బాబురావు రమేష్ పేరయ్య అంతయ్య మహేందర్ రెడ్డి రాఘవరెడ్డి బోడపూడి సత్యనారాయణ, నకిరికంటి సత్యానందం తదితరులు పాల్గొన్నారు.?



# వర్షాకాలంలో అంటువ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్, (శుభోదయం న్యూస్ ): వర్షాకాలంలో అంటువ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి ప్రజలకు సూచించారు . వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థలో నూతనంగా విలీనమైన ఎల్కలపల్లి గేట్ ప్రాంత%శీ%లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ స్టిక్కర్లు అంటించారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు రామగుండం నగర పాలక సంస్థ చేస్తున్న స్ప్రే , ఫాగింగ్ , ఆయిల్ బాల్స్ వేయడం తదితర కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజలు కూడా దోమ తెరలు వాడడం , కిటికీలకు జాలీలు అమర్చుకోవడం చేయాలని అన్నారు. ఆ తరువాత శివాజీ నగర్ కూరగాయల మార్కెట్ లోని మరుగు దొడ్డి నిర్వహణను పరిశీలించారు. గాంధీ చౌరస్తా నుండి రామాలయం రోడ్డులో వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. రీగల్ షూ మార్ట్ రోడ్డులో వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి పథకం ప్రయోజనాలను వివరించారు. గంగా నగర్ లోని రంగనాథ స్వామి ఆలయ ఆవరణలో జరుగుతున్న వాల్ ఆర్ట్ పరిశీలించారు. అనంతరం పి కె రామయ్య కాలనీ లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు . ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కిరణ్ , కుమార స్వామి హెల్త్ అసిస్టెంట్ సంపత్ వార్డు అధికారులు సాయి , గంగయ్య , శ్రీనివాస్ , కమ్యూనిటి ఆర్గనైజర్లు శ్వేత , శమంత , ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.





# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

## -డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): కార్మిక చట్టాలను హరించే విధంగా తీసుకొస్తున్న లేబర్ చట్టాలను రద్దు చేయాలని వివిధ డిమాండ్లతో దేశవ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మెకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ యువజన సంఘం సంపూర్ణ మద్దతు తెలపడం జరుగుతుందని ఈ సమ్మెలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు మంగళవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులుముడియం చిన్ని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పని గంటల విధానాన్ని పెంచి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా గుర్తిస్తున్న నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ దిశగా కేంద్రం అడుగులు వేస్తూ కారు చౌకగా ఆదాని అంబానీలు అయిన కార్పొరేషన్ తెలుగు తాకట్టు పడుతున్నది ఉన్నారు విశాఖ ఉక్కును సైతం ప్రైవేటీకరణ చేస్తూ వేల కార్మికులు కుటుంబాలను రోడ్డున పడేసే ప్రయత్నం జరుగుతున్నదని అందుకు ఉదాహరణ విశాఖ ఉక్కు సొంత గనులు కేటాయించకపోవడం అన్నారు అంతేకాకుండా నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అవన్నీ గాలి మాటలు లాగానే మిగిలిపోయాయి అన్ని చిన్న తరహా పరిశ్రమలను మూత వేసి నిరుద్యోగాన్ని ఇంకా పెంచేశాడు అన్నారు దేశంలో ఖాళీగా ఉన్న లక్ష ఉద్యోగాలను భర్తీ చేయకుండా కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నది అన్నారు అంతే కాకుండా విభజన హామీలు ఒక్కటి నేటీ కి అమలు చేయలేదన్నారు అందులో కడప ఉక్కు పరిశ్రమ ప్రధానమైనది అన్నారు ఒక పరిశ్రమ వస్తే ఇక్కడ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి లభిస్తున్నది అన్నారు కానీ కేంద్రం కడప ఉక్కుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నది అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి ఏమాత్రం తీసుకోకుండా పని గంటల విధానాన్ని ముందుగా పెంచడం దేశానికి నిదర్శనం అన్నారు కేంద్రాన్ని రాష్ట్ర




ప్రభుత్వం నిలదీయకుండా ఊడిగం చేస్తున్నది అన్నారు విభజన హామీలు రాబట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు కావున కేంద్రం నిర్లక్ష్యానికి నేడు దేశవ్యాప్తంగా కార్మిక కర్షక రైతంగా వ్యవసాయ కార్మిక రంగాలు చేస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు డివైఎఫ్ఐ యువజన సంఘం మద్దతు తెలుపుతుందని ఈ సమ్మెలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, పట్టణ నాయకులు ముడుమాల ఓబుల్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడిలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

జంగారెడ్డిగూడెం - డివిజన్ ఇంచార్జ్ - జూలై 8, (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం చింతలపూడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకను %వఇ%.ఎమ్మెల్యే .కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉన్న మట్ల ఎలిజా ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆయన అసెంబ్లీ సమావేశం నడిపించడం తీరే వేరని ఇప్పుడు ఉన్న రాజకీయాలు కక్షపూరితంగా జరుగుతున్నాయని తెలిపారు మన రాష్ట్రం అభివృద్ధిని కోల్పోతుందని కాంగ్రెస్ పార్టీ తోనే ప్రాజెక్టులు రాష్ట్రం రైతు అభివృద్ధితో ముందుకు వెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇసంపల్లి సుందర రావు, చింతలపూడి పార్టీ అధ్యక్షులు జగ్గవరపు కోటిరెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు సాదర బోయిన వరలక్ష్మి, బుర్ర సుబ్బారావు, డి రాజు, పింగళి సుబ్బారావు, డాకూరి మోహన్రావు, తదితరులు పాల్గొన్నారు



# వైసీపీ కార్యకర్తకు ఆర్థికసాయం చేసిన పూల శ్రీనివాస రెడ్డి

తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): కదిరి మండలం,చౌటతాండాకు చెందిన వైసీపీ కార్యకర్త భీముడు నాయక్ గారు గుండె ఆపరేషన్ చేయించుకోని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం నాయకులు ద్వారా తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస రెడ్డి మెరుగైన ఆరోగ్యం కోసం మంగళవారం 20,000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా చంద్ర ఉమామహేశ్వరరావు జన్మదిన వేడుకలు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు కందుకూరు రోడ్డు మద్దెల వెంకటేశ్వర్లు వాటర్ ప్లాంట్ నందు మాజీ వార్త విలేఖరి మీసాల రామయ్య ఆధ్వర్యంలో వరికుంటపాడు మండలం ప్రముఖ టిడిపి నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ముందుగా చంద్ర ఉమామహేశ్వర అభిమానులు కేక్ కట్ చేసి ఉమామహేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసాల యశ్వంత్, మద్దెల హరీష్ బాబు, నల్ల పోతుల చిన్న నారాయణ, సుత్తినేని రమణయ్య, యాట రాఘవేంద్ర, సిద్ధవటం వెంకటేశ్వర్లు, మానం హనుమయ్య, గూని శ్రీనివాసరెడ్డి, ఇర్రి శ్రీనివాస్ రెడ్డి, మద్దెల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ జయంతి



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, జూలై 8 (శుభోదయం న్యూస్) :

మండల కేంద్రంలో మంగళవారం కదిరి నియోజకవర్గం వైసీపీ పార్టీ సమన్వయకర్త శ్రీ మక్బూల్ అహమ్మద్ గారి ఆదేశాల మేరకు నల్లచెరువు మండల వైసీపీ పార్టీ కన్వీనర్ శ్రీ మండెం రవికుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రైతు భాంధవుడు,అపర భగీరథుడు,ఆరోగ్య శ్రీ స్ఫూర్తి దాత,నిరుపేదల పెన్నిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి గౌరవ శ్రీ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 76 వ జయంతి సందర్భంగా నల్లచెరువు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో వైఎస్ ఆర్ విగ్రహానికి మరియు వైఎస్ ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు.కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి మాట్లాడుతు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి శ్రీ డాక్టర్ రాజశేఖరరెడ్డి బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతకి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాజశేఖరరెడ్డికి దక్కిందాన్నారు. ప్రతి పేదింటి పిల్లలు ఉన్నత చదువులు చదవాలని ఫీజు రియాంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి విద్యాప్రాధాత గా పేరుగాంచారన్నారు.ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు ఉన్నత వైద్యం ఉచితంగా అందించాలని దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకొచ్చి రాష్ట్ర ప్రజలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. రైతులకు రుణమాఫీ మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి .ఇలా రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి కృషి చేసి తను మరణించినా అటు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలగుండెలలో పదిలంగా నిలిచిపోయారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహా రెడ్డి,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఆనంద రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ,మైనార్టీ నాయకులు నజీర్, రఫీ,సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి,శంకర్ రెడ్డి,సర్పంచ్ హైటెక్ రమణ,ఎంపిటిసి సుమియా రఫీ,బొమ్మిరెడ్డి పల్లి శ్రీకంఠరెడ్డి,మాజీ సర్పంచ్ పూలకుంట అక్బర్,పూలకుంట గోవింద రెడ్డి సోసియల్ కోకన్వీనర్ సూర్యశేఖర్ రెడ్డి,సోమిరెడ్డి,ఉప్పార్లపల్లి భావాఖాన్,పూలకుంట వైఎస్ఆర్సిపి నాయకురాలు గౌరమ్మ , చిన్న పాల్లోళ్ల పల్లి హరి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి,మంజునాథ నాయుడు,కొత్తపల్లి నరసింహారెడ్డి, ఇస్మాయిల్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# జననేతకు ఘన నివాళి

(శుభోదయం న్యూస్) బిట్రగుంట:
బోగోలు మండల వై.ఎస్.ఆర్.సి.పి కార్యాలయంలో మంగళవారం దివంగత జననేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలను ఆపార్టీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వందలాదిగా తరలివచ్చినకార్యకర్తల కోలాహలంనడుమమండల అధ్యక్షురాలుమేకలసుజాత, జడ్పిటిసిమద్దిబోయినకీర్తన, మండలఉపాధ్యక్షురాలు మద్దిబోయినపద్మభారీకేక్ కట్ చేసి ఒకరికొకరుతినిపించుకున్నారు. పార్టీకార్యాలయంవద్దనుండి ర్యాలీగాతరలివెళ్లివైఎస్ఆర్ విగ్రహాన్నిభారీగజమాలతో అలంకరించారు.అనంతరం బజారుకూడలిలోనిఅంబేద్కర్ విగ్రహానికిపూలమాలలువేసి నివాళులర్పించారు.పై కార్యక్రమంలోమాజీమండల అధ్యక్షురాలుపర్రిసులోచనమ్మ, ఎంపిటిసిసభ్యులుఏకే. సుందరరాజు,నరసింహారెడ్డి,మల్లి మోహనరావు,సీనియర్ నాయకులుతుమ్మలరమణయ్య, పర్రిఅంకులయ్య,యువత అద్యక్షుడుమేకలశ్రీనివాసులు వివిధపంచాయతీలనుండివచ్చిన సర్పంచులు,అభిమానులు తదితరులుపాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రజాసత్తా సేవలు అభినందనీయం

## : ఎంఇఓ యం.విజయమ్మ

(శుభోదయం న్యూస్) బిట్రగుంట:
ప్రజాసత్తా ఆధ్వర్యంలో బోగోలు మండల మహిళా కమిటీ నాయకులకు ప్రజాసత్తా వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షులు పులగర శోభనబాబు అధ్యక్షుతన మంగళవారం ప్రజాసత్తా గుర్తింపు కార్డులను బోగోలు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో బోగోలు మండల విద్యాశాఖాధికారి యం.విజయమ్మ అందచేసారు. ఈసందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా 2004 నుండి అన్నివర్గాల మహిళలకు కుల,మత,వర్గ, రాజకీయాలకు అతీతంగాపలుసేవలు అందించడంఅభినందనీయం అన్నారు.ఈకార్యక్రమంలో ప్రజాసత్తాబోగోలుమండల మహిళాఅధ్యక్షురాలుపందిళ్ళ సునీత,ఉపాధ్యక్షులువేదగిరి సుహాసిని,కార్యదర్శిరాచూరు శ్రీప్రియ,సహాయకార్యదర్శిపిడుగు కవిత,ట్రెజరర్ కండ్లగుంటనిర్మల, కన్వీనర్ బిజ్జం.పద్మ,కో-కన్వీనర్ అమ్ములుజలిని,కో-ఆర్డినేటర్ బత్తుల.ఆదిలక్ష్మి,ఎగ్జిక్యూటివ్ సభ్యులుగాకోట.మమత, ప్రజాసత్తారాష్ట్రకన్వీనర్ చింతల దయాకర్,తదితరులు పాల్గొన్నారు.



# పామూరులో వైయస్సార్ జయంతి వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ

పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత జనహృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను పురస్కరించుకొని పామూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ మౌలాలి కందుకూరు బస్టాండ్ నుండి వివేక ఉన్నత పాఠశాల దారిలో గల వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాజశేఖర్ రెడ్డి గారి సారధ్యంలో పలు సంక్షేమ పథకాలను మరియు కాంగ్రెస్ పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రజారంజక పాలన అంటే కాంగ్రెస్ చిరునామా అని ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలతో ఆయన కార్యాలయంలో ముచ్చటించారు. వైయస్సార్ అన్నా కాంగ్రెస్ పార్టీ అన్నా ముందుగా గుర్తుకు వచ్చేది ఆరోగ్యశ్రీ, రైతు రుణాల మాఫీ, పావలా వడ్డీ రుణాలు, 104 మరియు 108 ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని వీటిని మరోసారి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలలోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన భుజస్కందాలపై ఉన్నదని మరోసారి గుర్తు చేసుకున్నారు. వైయస్సార్ జయంతి వేడుకలను ఆయన తన కార్యాలయంలో కేక్ కట్ చేసి, పలువురికి మిఠాయిలను పంచిపెట్టారు. కాంగ్రెస్ అంటే రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటే కాంగ్రెస్ ఈ రెండు విడదీయరాలేనివని మరోమారు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి,చంద్రశేఖరపురం మండల అధ్యక్షుడు షేక్ హజరత్, షేక్ సుభాని, షేక్ హుస్సేన్, కుందూరు నాగశేషులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# నేషనల్ స్టూడెంట్ డే సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ




పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు స్థానిక ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు నియోజవర్గం కన్వీనర్ బత్తల రామాంజనేయులు ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులతో శశి మందిర్ స్కూల్ నుండి సిఎస్పురం రోడ్డు అబ్దుల్ కలాం సెంటర్ మీదుగా మమ్మీ డాడీ సెంటర్ కందుకూరు సెంటర్ మీదుగా భారీ శోభయాత్ర కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాశం జిల్లా కన్వీనర్ గురునాథ్ మాట్లాడుతూ విద్యార్థులు సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి విద్యార్థుల సమస్యలపై పోరాటాల కైనా సిద్ధంగా ఉన్నామని జిల్లా ఏబీవీపీ కన్వీనర్ గురునాథం తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిటీ ప్రెసిడెంట్ కదిరి మహేష్ సిటీ వైస్ ప్రెసిడెంట్ బత్తల మణిదీప్ సిటీ సెక్రెటరీ వేముల జస్వంత్ సిటీ జాయింట్ సెక్రెటరీ అభిరామ్ జోనల్ ఇంచార్జ్ అభిలాష్ %ాఖీణ% కన్వీనర్ పవన్ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఇంటి నుంచి వెళ్ళిపోయిన యువతి

## గంటల వ్యవధిలోనే ఆ యువతిని తల్లిదండ్రులకు అప్పగించిన టూటౌన్ సిఐ ఏపీ మస్తాన్

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 9 (శుభోదయం న్యూస్) : ఓ యువతి తన తండ్రికి తాను చనిపోతున్నానని ఒక మెసేజ్ పెట్టింది ఇంటి నుంచి వెళ్లిపోయింది దీంతో ఆ తండ్రి పోలీసులను ఆశ్రయించాడు దీంతో స్పందించిన టూటౌన్ సీఐ ఏపీ మస్తాన్ కొద్ది గంటల వ్యవధిలోనే ఆ అమ్మాయి సెల్ ఫోన్ లొకేషన్ ద్వారా గుర్తించి ఆ అమ్మాయిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించాడు ఈ సంఘటన సోమవారం రాత్రి జరిగింది దీంతో ఆ తల్లిదండ్రులు సిఐ ఏపీ మస్తాన్ కు తమ కృతజ్ఞతలు తెలిపారు.

